సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 128 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | మంగళవారం 28-07-2026


★ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచన

★ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలని స్పష్టీకరణ

★విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం నిపుణుల సేవలు తీసుకోవాలని ఆదేశం

★పనితీరుపై క్షేత్రస్థాయి అభిప్రాయాలను అధికారులకు వివరించిన సీఎం

★గిరిజన విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్యపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

★మూడు రోజుల క్రితమే సీఎంను కలిసి ఉత్సాహంగా మాట్లాడిన శివాని

★ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

★కుటుంబానికి ప్రేమను తెలుపుతూ సూసైడ్ నోట్ రాసి బలవన్మరణం

★ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుందన్న అంచనాల నేపథ్యంలో, రైతులను అప్రమత్తం చేసి వారికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

★ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.


## ఎల్‌నినోపై రైతులకు

# అవగాహన కల్పించండి

**విద్యార్థిని శివాని ఆత్మహత్య నన్ను కలిచివేసింది**

**కష్టాలు వచ్చినా యువత ధైర్యంగా ఉండాలి**

**ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి**



ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుందన్న అంచనాల నేపథ్యంలో, రైతులను అప్రమత్తం చేసి వారికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. "ఎల్‌నినో వల్ల ఎదురయ్యే పరిణామాలను రైతులకు స్పష్టంగా వివరించాలి. ఏ ప్రాంతంలో ఏ పంటలు వేయాలో సూచిస్తూ, వారిని ప్రత్యామ్నాయ సాగు వైపు ప్రోత్సహించాలి. దీనికోసం ఒక క్యాంపెయిన్ మిగతా 2లో

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు మణిహారం



⌘గత రెండేళ్లలో ఉత్తరాంధ్ర, విశాఖలో వినూత్నమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

⌘విశాఖను దేశంలో నంబర్-1 నగరంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు.

⌘ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మణిహారంగా నిలవనుందని తెలిపారు.

గత రెండేళ్లలో ఉత్తరాంధ్ర, విశాఖలో వినూత్నమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. విశాఖను దేశంలో నంబర్-1 నగరంగా తీర్చిదిద్దడమే మిగతా 2లో

## మెగా డీఎస్సీ అక్రమాలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి



❄డియస్సీలో అక్రమాలపై సిబిఐ విచారణకు ఆదేశించాలి

❄స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలను బ్యాక్ డోర్‌లో అమ్ముకున్న ప్రభుత్వం

❄ఆర్చరీ గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్యకు డియస్సీలో తీవ్ర అన్యాయం

❄గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ అంటూ జీవోల్లో పచ్చి అబద్ధాలు

❄నిరుద్యోగ భృతి ఇవ్వకుండా జెన్‌జీ యువతకు మోసం

కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'మెగా డీఎస్సీ' ఒక పెద్ద 'దగా డీఎస్సీ'గా మారిందని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లే, ఏపీలో డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ మిగతా 2లో

## 'నన్ను అరెస్ట్ చేస్తారా?'.. మమ్దానీపై విరుచుకుపడ్డ నెతన్యాహు


●అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన అరెస్ట్ వారెంట్ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి (యూఎన్‌జీఏ)హాజరైతే అరెస్టు చేస్తామంటూ న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన అరెస్ట్ వారెంట్ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి (యూఎన్‌జీఏ)హాజరైతే అరెస్టు చేస్తామంటూ మిగతా 2లో

## ఇజ్రాయెల్‌కు సవాల్.. హెజ్‌బొల్లాకు ఖమేనీ భరోసా


●పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు.



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు. మరోసారి షియా సాయుధ సంస్థ హెజ్‌బొల్లాకు మిగతా 2లో

## అమెరికా ఆక్రమణకు యత్నిస్తోంది.. క్యూబా సంచలన ఆరోపణ

●హవానా:క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్-కానెల్ అమెరికాపై సంచలన వ్యాఖ్యలు చేశారు.



హవానా:క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్-కానెల్ అమెరికాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా క్యూబాని ఆక్రమించాలని యత్నిస్తుందన్నారు. అమెరికా తన దేశంపై మిగతా 2లో

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...

# ఇక ఫలితాలపై దృష్టి సారించాలి

**డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం**

● వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దామని లోకేశ్ సవాల్

● జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' జబ్బు ఉందని ఎద్దేవా


● స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యమన్న లోకేశ్

● కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు



డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే చర్చకు రావాలని ఆయన అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మిగతా 2లో

## నమ్మకద్రోహాన్ని అంగీకరించబోం



నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి అస్సాం, పశ్చిమ బెంగాల్ మరియు బిహార్‌లలో విద్యార్థులు ఇతర నిరసనకారులను నిర్బంధించినట్లు లేదా అరెస్టు చేసినట్లు వార్తలు రావడంపై కాకరోచ్ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది.

నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి అస్సాం, పశ్చిమ బెంగాల్ మరియు బీహార్‌లలో విద్యార్థులు ఇతర నిరసనకారులను మిగతా 2లో

## వైయస్.జగన్ హయాంలో

# ఇన్వెస్టర్ ఫ్రెండ్లీలో మొదటి ర్యాంకు

**కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అధోగతి**

●చంద్రబాబు పాలనలో 8వ స్థానానికి దిగజారిన వైనం

●శాంతిభద్రతల్లో అట్టడుగున 26 వ స్థానం

●2 ఏళ్లలో రూ.3.59 లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు సర్కారు

●రోజుకు రాష్ట్రం సగటు అప్పు రూ. 492 కోట్లు

●5.09% ద్రవ్య లోటుతో దేశంలోనే నంబర్ 1 స్థానం.



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ హయాంలో పరిపాలన పూర్తిగా పట్టాలు తప్పిందని, అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకే పరిమితమైందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడలోని మిగతా 2లో

## మాజీ స్పీకర్ తమ్మినేనికి ఊరట.. అరెస్ట్ చేయొద్దని కోర్టు ఆదేశాలు



❖వైసీపీ మాజీ స్పీకర్ తమ్మినేనిం సీతారాంకు ఊరట లభించింది.

❖భూ కబ్జా కేసులో ఆయనను తొందరపడి అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.

❖సీతారామ్‌తో పాటు ఆయన సతీమణి వాణికి 41ఏ నోటీసులు ఇచ్చి విచారించాలని సూచించింది.

వైసీపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు ఊరట లభించింది. భూ కబ్జా కేసులో ఆయనను తొందరపడి అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. సీతారామ్‌తో పాటు మిగతా 2లో

## పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే

# బియ్యం అమ్మకాలు అభినందనీయం

**దేశం ప్రశాంతంగా ఉండటానికి కారణం జవాన్లే: పవన్ కల్యాణ్**

**ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం**

➢సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52

➢పచ్చి బియ్యం కేజీ రూ. 50

➢సామాన్యుడికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

➢బీపీటీ సూపర్ ఫైన్ కేజీ రూ.52, పచ్చి బియ్యం రూ.50లకు అందజేయడంతో సామాన్యుడికి ఊరట

➢ఆగస్టు 1 నుంచి ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలి

➢సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన ధైర్యవంతులైన జవాన్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

➢దేశం చూసే ప్రతి శాంతియుత సూర్యోదయం.. చీకటి వేళల్లోనూ మెలకువగా ఉండే జవాన్ల ధైర్యంతో భద్రంగా ఉందన్నారు.



బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యుడికి సాంత్వన చేకూర్చేలా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మిగతా 2లో

## చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరు



⏩సీఎం చంద్రబాబు రంప చోడవరం పర్యటనలో తన ప్రసంగంతో ఆకట్టుకున్న పదో తరగతి విద్యార్థిని ఎం. శివాని చనిపోవడం చాలా విషాదం కలిగించిందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు.

⏩విద్యార్థి శివాని మృతిపై సోమవారం రాజధాని అమరావతిలో ఆమె స్పందించారు.

సీఎం చంద్రబాబు రంప చోడవరం పర్యటనలో తన ప్రసంగంతో ఆకట్టుకున్న పదో తరగతి విద్యార్థిని ఎం. శివాని చనిపోవడం చాలా విషాదం కలిగించిందని మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## 'నన్ను అరెస్ట్ చేస్తారా?'.. మమ్దానీపై విరుచుకుపడ్డ నెతన్యాహు

న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మమ్దానీ వ్యాఖ్యలు సమాజంలో ద్వేషాన్ని నూరిపోసేలా ఉన్నాయని ఆరోపించారు. మేయర్‌గా ఉన్న వ్యక్తి యూదులు, క్రైస్తవులు, ముస్లింలతో సహా పౌరులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సి ఉండగా, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.'ఫాక్స్ న్యూస్' ఇంటర్వ్యూలో నెతన్యాహు మాట్లాడుతూ.. 'మమ్దానీ తీరు వల్ల ప్రస్తుతం యూదు అమెరికన్లు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అయితే, సెప్టెంబరు 8న ప్రారంభమయ్యే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి నేను హాజరై, ఇజ్రాయెల్ తరఫున, ఇజ్రాయెల్-అమెరికా భాగస్వామ్యం తరఫున సత్యాన్ని చాటిచెబుతాను' అని స్పష్టం చేశారు. ఐసీసీ తనపై మోపిన యుద్ధ నేరాల ఆరోపణలను ఆయన 'న్యాయ ప్రక్రియకే వికృత రూపం' అని అభివర్ణించారు. ఆ కోర్టుకు ఇజ్రాయెల్ లేదా అమెరికాపై ఎటువంటి అధికార పరిధి లేదని, అది ఒక 'కంగారూ కోర్టు' అని కొట్టిపారేశారు.గాజా యుద్ధంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో 2024 నవంబరులో నెతన్యాహు, ఇజ్రాయెల్ మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌లపై ఐసీసీ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అంతర్జాతీయ చట్టాలు అందరికీ సమానంగా వర్తించాలని, ఈ వారెంట్‌ను తీవ్రంగా పరిగణించాలని మమ్దానీ పేర్కొనగా, నెతన్యాహు అరెస్టు కాకుండా చూస్తామని అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. గాజాలో నెరపిన మిలిటరీ చర్యలపై వచ్చిన అన్ని ఆరోపణలను, ఐసీసీ పరిధిని ఇజ్రాయెల్ ఇప్పటికే తోసిపుచ్చింది.

## ఇజ్రాయెల్‌కు సవాల్.. హెజ్‌బొల్లాకు ఖమేనీ భరోసా

బహిరంగంగా అండగా నిలిచారు. ఇజ్రాయెల్, అమెరికా ఒత్తిళ్లు ఎంత పెరిగినా ప్రతిఘటన ఉద్యమం ఆగదని స్పష్టం చేస్తూ.. హెజ్‌బొల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ ఖాసెమ్‌కు పంపిన సందేశంలో "జిహాద్, ప్రతిఘటనే ముందుకు సాగే ఏకైక మార్గం" అని పేర్కొన్నారు. తన సందేశంలో ఖమేనీ, హెజ్‌బొల్లా ప్రస్తుతం "ప్రతిఘటన చరిత్రలో కీలక దశ"లో ఉందని పేర్కొన్నారు. యుద్ధాలు, ఆంక్షలు, నాయకత్వ మార్పులు వచ్చినా ప్రతిఘటన ఆగదని, పోరాట స్ఫూర్తే తమ బలమని చెప్పారు. హెజ్‌బొల్లా యోధులు లెబనాన్ ప్రజల హక్కులు, గౌరవాన్ని కాపాడేందుకు పోరాడుతున్నారని ప్రశంసించారు.ఇటీవలి నెలల్లో ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా ఘర్షణలు, అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, అనంతరం కాల్పుల విరమణతో మధ్యప్రాచ్య పరిస్థితులు కొంత మారాయి. ఇదే సమయంలో లెబనాన్‌లో హెజ్‌బొల్లా వద్ద ఉన్న ఆయుధాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావాలనే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈ పరిణామాల మధ్య ఖమేనీ చేసిన తాజా వ్యాఖ్యలు వ్యూహాత్మకంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇరాన్‌కు హెజ్‌బొల్లా కేవలం మిత్ర సంస్థ మాత్రమే కాదు. ఇజ్రాయెల్, అమెరికా ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రాంతీయ "యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్"లో అది కీలక భాగంగా టెహ్రాన్ భావిస్తోంది. అందుకే హెజ్‌బొల్లాకు రాజకీయ, వ్యూహాత్మక మద్దతు కొనసాగుతుందని ఖమేనీ తాజా ప్రకటన ద్వారా మరోసారి స్పష్టం చేశారు. లెబనాన్‌లో ఇరాన్ ప్రభావం తగ్గలేదనే సంకేతాన్ని కూడా ఈ సందేశం ఇస్తోందని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా ఆక్రమణకు యత్నిస్తోంది.. క్యూబా సంచలన ఆరోపణ

అమలు చేస్తున్న ఆంక్షలను 'జాతి విమర్శక విధానం' (జెనోసైడల్ పాలసీ)గా ఆయన అభివర్ణించారు. అమెరికా విధిస్తున్న ఒత్తిడి విధానాలను క్యూబా అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇటీవలి కాలంలో క్యూబాపై మరింత ఒత్తిడిని పెంచారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న వాణిజ్య దిగ్బంధంతో పాటు, చమురు సరఫరాను నిలిపివేయడంతో పాటు కఠినమైన ఆంక్షలను విధించారు. దీనికి తోడు, క్యూబాకు ప్రధాన మిత్రదేశంగా ఉన్న వెనిజులాలో అమెరికా సైన్యం జోక్యం చేసుకుని నికోలస్ మదురో ప్రభుత్వాన్ని కూలదోయడం క్యూబాను మరింత సంక్షోభంలోకి నెట్టింది.ఈ కఠినమైన చర్యల నేపథ్యంలో క్యూబా అధ్యక్షుడు అమెరికాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అమెరికా ఆంక్షల కారణంగా క్యూబాలో పర్యాటకం దెబ్బతిన్నదని, విదేశీ కంపెనీలు వెనుదిరిగాయని ,విదేశీ మారకద్రవ్య ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందన్నారు. రష్యా, చైనాలకు మిత్రదేశంగా ఉండడం వల్ల ఈ ప్రాంతానికి భద్రతా ముప్పుగా మారుతోందని, పౌరుల హక్కులను ఉల్లంఘిస్తోందని అమెరికా వాదిస్తున్నప్పటికీ, తమ దేశం ఎవరికీ ముప్పు కాదని ఆయన స్పష్టం చేశారు.క్యూబా విప్లవానికి నాంది పలికిన 1953 నాటి మోన్‌కాడా బ్యారక్స్‌పై దాడికి గుర్తుగా జరిగిన 73వ వార్షికోత్సవ వేడుకల్లో డియాజ్-కానెల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మెగా డీఎస్సీ అక్రమాలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... గతంలో వైఎస్. జగన్ ప్రభుత్వంలో పారదర్శకంగా 1.20 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం 16 వేల ఉద్యోగాల భర్తీలోనే అనేక అక్రమాలకు పాల్పడిందని ధ్వజమెత్తారు. డీఎస్సీలో ఫస్ట్ ర్యాంకర్ నవీన్‌కు అన్యాయం చేశారని, ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా క్వశ్చన్ పేపర్లు లీక్ చేయడం వంటి తీవ్ర అవకతవకలకు పాల్పడిందని తేల్చి చెప్పారు. జీవో 4, 47, 56 ద్వారా కనీస ఎంట్రన్స్ ఎగ్జామ్ లేకుండా స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలను బ్లాక్ డోర్‌లో అమ్ముకున్నారని, ఆర్చరీ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్య వంటి అర్హులైన క్రీడాకారులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కనీసం అంతర్జాతీయ స్థాయి స్టేడియంలు లేకపోయినా ఏపీని 'గ్లోబల్ స్పోర్ట్స్ హబ్' చేస్తామని జీవోల్లో పచ్చి అబద్ధాలు రాశారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలైన రూ. 3వేల నిరుద్యోగ భృతి, ఏటా 4 లక్షల ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, 18 ఏళ్లు దాటిన మహిళలకు రూ. 1,500 ఇవ్వకుండా జెనెజ్ (+ఇఖ) యువతను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. పారదర్శకత అంటే లోకేష్ తక్షణమే సిబీఐ లేదా సిట్టింగ్ జడ్జి విచారణకు లేఖ రాయాలని, లేనిపక్షంలో వైఎస్సార్సీపీ స్టూడెంట్, యూత్ వింగ్స్ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే... జోన్-2 కృష్ణా జిల్లా క్యాడర్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన నవీన్ అనే అభ్యర్థికి ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదు? అధికారులు రోజుకో కారణం చెబుతూ ఆ అభ్యర్థి వివరాలను వెబ్‌సైట్ నుంచి ఎందుకు తొలగించారు? దీనికి విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పాలి. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తికి క్వశ్చన్ పేపర్ ముందే తెలిసే అభియోగాలు ఉన్నాయి. అతను ఎగ్జామ్ రాసి ఫస్ట్ ర్యాంక్ సాధించాడంటే పేపర్ లీక్ అయినట్టే కదా? అతనొక్కడే రాశాడా లేక మరికొందరికి పేపర్లు లీక్ చేశాడా అనే దానిపై స్పష్టత ఇవ్వాలి.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు మణిహారం

సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మణిహారంగా నిలవనుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని సభకు వచ్చే ప్రజల రవాణా కోసం సుమారు 2 వేల బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు.ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా దింసా నృత్యంతో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలుకుతామని మంత్రి అన్నారు. భోగాపురం విమానాశ్రయ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకు ఎలక్ట్రిక్ బస్సుల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ(శ్రావాణి) బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని... అందులో భాగంగా 1,400 కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలో దశలవారీగా మరో 1,050 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆధునిక, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించడమే ప్రభుత్వ సంకల్పమని రాంప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. భోగాపురం విమానాశ్రయం దూరమవుతుందనే అపోహ అవసరం లేదని... హైదరాబాద్‌కు శంషాబాద్ విమానాశ్రయం ఎలా విజయవంతమైందో, భోగాపురం కూడా అలాగే అభివృద్ధికి కేంద్రంగా మారుతుందని తెలిపారు. విశాఖ అంటే ఉత్తరాంధ్రకు గుండెకాయ అని.. విశాఖ అభివృద్ధి ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## మాజీ స్పీకర్ తమ్మినేనికి ఊరట.. అరెస్ట్ చేయొద్దని కోర్టు ఆదేశాలు

ఆయన సతీమణి వాణికి 41ఏ నోటీసులు ఇచ్చి విచారించాలని సూచించింది. కాగా శ్రీకాకుళం సమీపంలోని చాపురం పంచాయతీ బలగ పరిధిలో రూ. 4 కోట్ల విలువైన భూమిని ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేసేందుకు తమ్మినేని ఫ్యామిలీ ప్రయత్నం చేసింది. దీంతో ఆయన భార్య వాణి, కుమారుడు వెంకటశ్రీరామ చిరంజీవి నాగ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. బతికున్న భూ యజమానిని చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఒడిశాకు చెందిన మహిళను వారసురాలిగా చూపుతూ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశారు. దీంతో తమ్మినేని కుటుంబంలో ముగ్గురు, ఓ మాజీ హోంగార్డు త్రినాథ్, హేమసుందరం సహా రిజిస్ట్రార్ నిందితులుగా గుర్తించి దర్యాప్తు చేశారు. అయితే పోలీసులు కేసు నమోదు చేసినప్పటి నుంచి తమ్మినేని ఫ్యామిలీ పరారైంది. తాజాగా కోర్టును ఆశ్రయించడంతో ఊరట కలిగింది.

## చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరు

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని శివాని మృతిపై సోమవారం రాజధాని అమరావతిలో ఆమె స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో వేదికపై ఉత్సాహంగా మాట్లాడిన శివాని ఇక లేదంటే నమ్మలేక పోతున్నానని అన్నారు. ఎంతో భవిష్యత్ ఊహించుకుని.. కలలున్న గిరిజన బిడ్డ ఇలా తనువు చాలించడం బాధాకరమని పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు బలం కావాలి.. కానీ బలహీనత కాకూడదని వ్యాఖ్యానించారు. కారణాలు ఏమైనా తన కలలు నిజం కాకుండానే విద్యార్థిని తనువు చాలించిందని చెప్పారు.ఈ విద్యార్థిని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించినామని పేర్కొన్నారు. జీవితంలో సమస్యలు, కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలని విద్యార్థులు, యువతకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. ఎవరూ ఒత్తిడి, నిరాశ, నిస్పృహలకు లోనుకావొద్దని విద్యార్థులను కోరారు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. చనిపోవాలనుకునే ఆలోచన వస్తే ఒక్కసారి ఆలోచించాలన్నారు. చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరు విద్యార్థులను ప్రశ్నించారు. బతికి ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.అల్లూరి మన్యం జిల్లాలో రంపచోడవరంలోని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శివాని 10వ తరగతి చదువుతోంది. జులై 24వ తేదీన రంపచోడవరంలో మెగా పేరెంట్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు.

# ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించండి

మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మారాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు అందడంలో కొంత అంతరం కనిపిస్తోందని అన్నారు. ఇటీవల ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను ఆయన అధికారుల వద్ద ప్రస్తావించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దానికి తగ్గట్టుగా ఉద్యోగులు పనిచేయాలని హితవు పలికారు.రంపచోడవరం విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటనపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో టాపర్‌గా ఉన్న విద్యార్థిని చనిపోవడం బాధాకరమని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు సైకో మెట్రిక్ టెస్టులు నిర్వహించాలన్న విద్యాశాఖ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం నిపుణుల సేవలు తీసుకోవడంతో పాటు, ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పదో తరగతి విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్య తనను తీవ్ర విషాదంలోకి నెట్టివేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మూడు రోజుల క్రితం రంపచోడవరంలో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన శివాని బలవన్మరణం తనను కలిచివేసిందని అన్నారు. "ఆ రోజు తన చదువు, ఉన్నత లక్ష్యాల గురించి శివాని నాతో చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. ఎంతో భవిష్యత్ ఉన్న గిరిజన బిడ్డ ఇలా తనువు చాలించడం బాధాకరం" అని చంద్రబాబు పేర్కొన్నారు.పోలవరం జిల్లా ఈర్లపల్లికి చెందిన శివాని, మూడు రోజుల క్రితం జరిగిన 'తల్లికి వందనం' కార్యక్రమంలో ముఖ్యమంత్రితో మాట్లాడారు. తాను బాగా చదువుకుని 'షైనింగ్ స్టార్'గా ఎదుగుతానని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటానని ఎంతో ఆత్మవిశ్వాసంతో చెప్పింది. ఆమె మాటలకు ముగ్ధుడైన చంద్రబాబు, శివానితో కలిసి భోజనం చేయడమే కాకుండా సెల్ఫీ కూడా తీసుకున్నారు. తన చదువుకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.అంతటి ఉత్సాహంగా కనిపించిన శివాని, ఆత్మహత్యకు ముందు తన కుటుంబానికి ఒక లేఖ రాసింది. అమ్మానాన్నలంటే ఎంతో ఇష్టమని, వారి కోసం కష్టపడి పనిచేసి మంచి జీవితం ఇవ్వాలనుకున్నానని లేఖలో పేర్కొంది. కానీ, తాను ఈ బాధను ఇక భరించలేకపోతున్నానని, బతకడం చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసింది. తన అన్న, వదిన, అమ్మ, నానమ్మ ఎప్పుడూ కలిసి ఉండాలని, ఒకరినొకరు ద్వేషించుకోవద్దని కోరుతూ "సారీ.. బై బై" అంటూ లేఖను ముగించింది.కారణాలు ఏవైనా, ఆమె కలలు నిజం కాకుండానే దూరమవడం బాధ కలిగిస్తోందని సీఎం అన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు ఆయన ఒక సందేశమిచ్చారు. "సమస్యలు, కష్టాలు వచ్చినా విద్యార్థులు, యువత ధైర్యంగా నిలబడాలి. ఎవ్వరూ ఒత్తిడికి, నిరాశ, నిస్పృహలకు లోను కావొద్దు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు దోహదం చేసేవిగా ఉంటాయన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోషకాహార అల్పాహారాన్ని అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ బిడ్డా కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం ఉదయమే రుచికరమైన, శుచి-శుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. బడ్జెట్‌లో ప్రకటించిన విధంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహార పథకాన్ని మధిర నియోజకవర్గంలో ప్రారంభించినట్లు చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉదయంపూట సంతృప్తికరంగా బ్రేక్ ఫాస్ట్ చేసి బిడ్డలు చక్కగా చదువుకోవాలనే ఉద్దేశంతో రుచికరమైన, శుచిశుభ్రతతో కూడిన న్యూట్రిషియస్ ఫుడ్ అందించాలని తమ కేబినెట్ నిర్ణయం మేరకు బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. అర్ధాకలితో పాఠశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలను సరిగ్గా వినలేక, ఆకలితో సతమతమవుతూ చదువు మీద దృష్టి పెట్టలేని పరిస్థితి ఏ విద్యార్థికీ రాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏ రాష్ట్ర అభివృద్ధికైనా సహజ వనరులు ఎంత అవసరమో సమర్థవంతమైన మానవ వనరులు కూడా అంతే అవసరమని భట్టి విక్రమార్క వక్కాణించారు. అత్యంత ప్రతిభావంతులుగా తయారైన మానవ వనరులు ఉన్న రాష్ట్రం గాని, దేశం గాని ప్రపంచంలో అత్యంత శక్తివంతంగా మారుతుందని అన్నారు. వజ్రాల్ని తయారు చేసుకోవాల్సిన తరుణంలో మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్నిరాష్ట్రవ్యాప్తంగా తలపెట్టే కార్యక్రమానికి నాంది పలికామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకు ఒకటే సమయానికి వేడిగా అల్పాహారం అందించడం అంటే ఇది ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం.. ఈ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లెక్కించాల్సిన అంశం అని చెప్పారు. ఏ దేశంలోనూ, ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున అల్పాహారం అందించే వ్యవస్థ లేదని భట్టి పేర్కొన్నారు. సంకల్పం మంచిదైతే భగవంతుని ఆశీస్సులు ఉంటాయని, అందుకే సాధ్యం కాదనుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రభుత్వం సాధ్యం చేసి చూపిందని డిప్యూటీ సీఎం తెలిపారు. హరే కృష్ణ మిషన్ భాగస్వామ్యంతో పకడ్బందీగా, అత్యంత శుభ్రమైన వాతావరణంలో మెకనైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మధిరలోని తాత్కాలిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 16 మండలాల స్కూళ్లకు వాహనాల్లో అల్పాహారం అందిస్తున్నామన్నారు. రాబోయే మదు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా శాశ్వత కిచెన్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. పిల్లలకు అందించే అల్పాహారంతో పాటు పౌష్టికాహారం కోసం వారానికి మదు రోజులు పాలు, మరో మదు రోజులు రాగి జావను ప్రత్యేకంగా అందిస్తున్నట్లు వెల్లడించారు.

## పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు అభినందనీయం

శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన ధైర్యవంతులైన జవాన్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం చూసే ప్రతి శాంతియుత సూర్యోదయం.. చీకటి వేళల్లోనూ మెలకువగా ఉండే జవాన్ల ధైర్యంతో భద్రంగా ఉందన్నారు. వారి అచంచలమైన ధైర్యం, సాటిలేని క్రమశిక్షణ, నిస్వార్థ సేవ భారతదేశ అంతర్గత భద్రతకు ఒక శాశ్వతమైన స్తంభంగా నిలిచాయని కొనియాడారు.ఉగ్రవాదంతో పోరాడటంలో, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో, ప్రజాస్వామ్య సంస్థలను పరిరక్షించడంలో, ప్రకృతి వైపరీత్యాలకు స్పందించడంలో, లేదా సంక్షోభ సమయాల్లో పౌరులను రక్షించడంలో అయినా సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ అసాధారణ శౌర్యంతో దేశం పట్ల అచంచలమైన నిబద్ధతతో ముందు వరుసలో నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతి యూనిఫాం త్యాగానికి ప్రతీక అని.. ప్రతి మిషన్ స్వార్థానికి అతీతమైన కర్తవ్యాన్ని ప్రతిబింబిస్తోందని, ప్రతి ధైర్యసాహసాల చర్య దేశ విశ్వాసాన్ని, ఐక్యతను బలపరుస్తోందని అన్నారు. ధైర్యవంతులైన సీఆర్పీఎఫ్ సిబ్బంది కుటుంబాలకు కూడా పవన్ వందనం తెలిపారు. వారి నిశ్శబ్ద త్యాగాలు, స్థిరమైన మద్దతు ప్రతి సీఆర్పీఎఫ్ యోధుని సంకల్పాన్ని బలపరుస్తాయని ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.

'కూటమి ప్రభుత్వం సామాన్యుడికి అండగా నిలుస్తుందని చాటి చెప్పేలా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినది. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యుడికి సాంత్వన చేకూర్చేలా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ.52లకు, గ్రేడ్ 1 పచ్చి బియ్యం ( రా రైస్ ) రూ.50లకు రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైసు మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రజలకు అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు, సోదరులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు. సామాన్యుడిపై ధరల భారం పడకుండా కూటమి ప్రభుత్వం తరఫున ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం స్వాగతించదగినదని చెప్పారు. బహిరంగ మార్కెట్ ధరలను సమీక్ష చేసి, మిల్లర్లతో అత్యవసరంగా సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండేలా మేలైన ధరలను నిర్ణయించారని ఉప ముఖ్యమంత్రివర్యులు తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ పాలనపరమైన నిర్ణయం సామాన్య ప్రజల ఆర్థికభారాన్ని తగ్గిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఊరట కలిగిస్తూ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయించనున్నట్లు ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న ధరల నుంచి సామాన్యులను కాపాడేందుకు, ఏపీ ప్రజలకు అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలు కోసం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారంటూ పవన్ కళ్యాణ్ కొనియాడారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు.

ధరల వివరాలు:

బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం: కేజీ రూ. 52

గ్రేడ్-1 పచ్చి బియ్యం (రా రైస్): కేజీ రూ. 50

బహిరంగ మార్కెట్ ధరలపై అత్యవసరంగా సమీక్షించి, రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రజలకు అందుబాటు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. ప్రభుత్వ తీరు సామాన్యుల ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి సికింద్రాబాద్ లోని యశోదా ఆసుపత్రికి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ..సుదర్శన్ రెడ్డికి అందుతున్న చికిత్స గురించి డాక్టర్లతో వాకబు చేశారు.పెద్ది సుదర్శన్ రెడ్డికి చికిత్స అందుతున్న ఐసీయూ వార్డుకు చేరుకొని, డాక్టర్లతో కలిసి పెద్దికి అందుతున్న చికిత్సా విధానాన్ని పరిశీలించారు.దాదాపు అరగంట సేపు అక్కడే నిలబడి డాక్టర్లతో చికిత్స అందుతున్న తీరు గురించి క్షుణ్ణంగా ఆరా తీశారు. కాగా పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రపంచ స్థాయి అత్యున్నత చికిత్సను అందిస్తున్నామని, అవసరమైన మేరకు విదేశాల నుంచి కూడా డాక్టర్లతో కన్సల్టెన్సీ తీసుకుంటున్నామని డాక్టర్లు తెలిపారు.గుండె, ఊపిరితిత్తులు మిగతా అవయవాలు అన్నీ పనిచేస్తున్నాయని కాకపోతే కొంత బ్రెయిన్ ఇంకా పునరుత్తేజం చెందాల్సి ఉన్నదని అందుకు మరో 48 గంటలు సమయం పట్టే అవకాశం ఉన్నదని డాక్టర్లు వివరించారు.

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది... ఇక ఫలితాలపై దృష్టి సారించాలి

పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం. ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన లిక్కర్, భూ కుంభకోణాలపై కూడా చర్చిద్దాం" అని సవాల్ విసిరారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీది అయితే, ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయని నీచ చరిత్ర జగన్‌ది అని లోకేశ్ ధ్వజమెత్తారు. "వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు. మేము 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే, దాన్ని అడ్డుకోవాలని 150 కేసులు వేశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేయడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే.. గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయ్‌ను గొడ్డలితో లేపేయడం, తల్లి, చెల్లిని ఇంటి నుంచి తరిమేయడం అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' (సీసీడీ) అనే జబ్బు ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమలను తానే తెచ్చానని జగన్ చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణమని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ విజయాలను, వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి 'ఏ' సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

# వైయస్.జగన్ హయాంలో ఇన్వెస్టర్ ఫ్రెండ్లీలో మొదటి ర్యాంకు

తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వెల్లడించిన అధికారిక గణాంకాలు, కాగ్ నివేదికలే చంద్రబాబు నాయుడు ఘోర పాలనా వైఫల్యాలను ఎండగడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. రూ. 24 లక్షల కోట్ల అబద్ధపు పెట్టుబడుల ప్రచారం, 4,520 ఎంఎస్ఎంఈల మూతతో లక్షలాది మంది ఉపాధి కోల్పోవడం, రోజుకు రూ. 492 కోట్ల చొప్పున చేసిన రూ. 3.59 లక్షల కోట్ల అపారమైన అప్పులు, దేశంలోనే నంబర్ వన్ స్థానానికి చేరిన ద్రవ్య లోటు, రోజురోజుకూ దిగజారుతున్న శాంతిభద్రతలు, వ్యవసాయంపై నిర్లక్ష్యం, డీఎస్సీ నిర్వహణలో భారీ అక్రమాలు..ఇవన్నీ కూటమి ప్రభుత్వ చేతకానితనానికి ప్రత్యక్ష నిదర్శనాలని ధ్వజమెత్తారు. పబ్లిసిటీలో పీక్స్‌లో ఉంటూ, పనితీరులో దయనీయ స్థితికి దిగజారిన కూటమి ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో జరిగిన పెట్టుబడులు, అప్పులు, ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలని కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు తెస్తున్నామని గొప్పలు చెప్పుకుంటోంది. కానీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇచ్చిన అధికారిక నివేదిక ప్రకారం రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చింది కేవలం 10 ప్రాజెక్టులు మాత్రమే. వాటి మొత్తం విలువ రూ.6,962 కోట్లు కాగా, లభించే ఉద్యోగాలు 22,167 మాత్రమే. అందులోనూ ఇప్పటివరకు పూర్తయినవి రెండే రెండు ప్రాజెక్టులు. అసలు మీరు చెప్తున్న అంకెలకు, వాస్తవాలకు ఏమైనా పొంతన ఉందా?.కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ లోక్‌సభలో వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో గత రెండేళ్లలో 4,520 ఎంఎస్ఎంఈ పరిశ్రమలు మూతపడ్డాయి. దీనివల్ల 48,477 మంది ఉద్యోగాలు కోల్పోయారు. కొత్తగా వచ్చే 22,167 ఉద్యోగాల కంటే పోయిన ఉద్యోగాలే ఎక్కువగా ఉన్నాయి. ఫలితంగా రాష్ట్రంలో నికరంగా 26,310 ఉద్యోగాలు తగ్గాయి.వైఎస్ జగన్ హయాంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మరియు ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ ఇండెక్స్‌లో మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, నేడు 8వ స్థానానికి పడిపోయింది. వీళ్ళ బాధ భరించలేక, వీళ్ళు రెడ్ బుక్ పేరుతో చేస్తున్న వేధింపులు భరించలేక, ఈ రాష్ట్రం నుంచి సుమారు రూ. 6500 కోట్లు పెట్టుబడులు తరలిపోయాయి.ఈ నేపథ్యంలో ఏ జిల్లాకు ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎన్ని పరిశ్రమలు పూర్తయ్యాయి? ఎందరికి ఉద్యోగాలు ఇచ్చారో స్పష్టం చేస్తూ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి.ఈ అప్పుల డబ్బులన్నీ ఏమయ్యాయి? ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి? అమరావతి నిర్మాణం కోసం, బడ్జెట్ అప్పులు, కార్పొరేషన్ల పేరుతో రెండేళ్లలో తెచ్చిన మొత్తం అప్పు రూ. 3,59,157. కాగ్ నివేదిక ప్రకారం 2024-25లో రాష్ట్ర ద్రవ్య లోటు (ఫీఅంఘీశ్రీ ఐవటఱఎఱ్) -5.09 శాతంగా నమోదై దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. రెవెన్యూ లోటు రూ.60,285 కోట్లకు చేరింది.

# నమ్మకద్రోహాన్ని అంగీకరించబోం

నిర్బంధించినట్లు లేదా అరెస్టు చేసినట్లు వార్తలు రావడంపై కాకరోచ్ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. నిరసనకారులపై ఎలాంటి శిక్షాత్మక చర్యలు తీసుకోమని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి అని వ్యాఖ్యానిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని మరియు ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరింది.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం నిరసనకారులపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ఇచ్చిన హామీలతో సహా తమ డిమాండ్లను కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో సీజేపీ నిరసన విరమిస్తున్నట్లు ప్రకటించిన రెండు రోజులకే ఈ ప్రకటన వెలువడింది. ప్రత్యేకించి అస్సాం, పశ్చిమ బెంగాల్ మరియు బీహార్‌లలో ప్రభుత్వ ఏజెన్సీలు విద్యార్థులను, ఆందోళనకారులను లక్ష్యంగా చేసుకుని నిర్బంధించడం లేదా అరెస్టు చేయడంపై తమకు అనేక నివేదికలు వచ్చాయని సీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ ఎక్స్ వేదికగా తెలిపారు.అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసేలా చర్యలు తీసుకుని, తమకిచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సౌరవ్ దాస్ తన ప్రకటనలో కోరారు. అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసేలా చూసి, దేశంలో ఎక్కడా ఏ నిరసనకారుడిపై కూడా ఎలాంటి బలవంతపు లేదా ప్రతీకార చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వడం ద్వారా భారత ప్రభుత్వం ముఖ్యంగా జేపీ నడ్డా గారు మరియు జితేంద్ర సింగ్ గారు తమ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని మేము కోరుతున్నాం. నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కూడా ఉపసంహరించుకోవాలి అన్నారు.నిరసనలను తాత్కాలికంగా విరమించుకోవడానికి గల కారణాన్ని వివరిస్తూ దేశవ్యాప్త నిరసనను వాయిదా వేయాలని మేము తీసుకున్న నిర్ణయం పూర్తిగా మంచి ఉద్దేశ్యంతో తీసుకున్నది. ప్రభుత్వం తన మాటపై నిలబడుతుందనే హామీ ఆధారంగా మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆ హామీ నుండి వైదొలిగితే అది కాకరోచ్ జనతా పార్టీతో నమ్మకద్రోహం మాత్రమే కాకుండా, నిరసన కంటే చర్చలకే ప్రాధాన్యతనిచ్చిన లక్షలాది మంది భారతీయ యువత నమ్మకాన్ని తుంగలో తొక్కడమే అవుతుంది అన్నారు. ఇలాంటి నమ్మకద్రోహాన్ని యువత ఎంతమాత్రం అంగీకరించదు అని స్పష్టం చేశారు.నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి అస్సాం, పశ్చిమ బెంగాల్ మరియు బీహార్‌లలో విద్యార్థులు ఇతర నిరసనకారులను నిర్బంధించినట్లు లేదా అరెస్టు చేసినట్లు వార్తలు రావడంపై కాకరోచ్ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. నిరసనకారులపై ఎలాంటి శిక్షాత్మక చర్యలు తీసుకోమని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి అని వ్యాఖ్యానిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని మరియు ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరింది.కాబట్టి వారిని అనుసరిస్తూ లోకేష్ రాజీనామా చేయాలన్నారు. డీఎస్సీలో జరిగిన తప్పిదాలకు బాధ్యత వహిస్తూ తక్షణమే లోకేష్ రాజీనామా చేయాలని, అలా చేయకపోతే యువత ఆగ్రహానికి లోకేష్ గురి కావాల్సి వస్తుందన్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తరహాలోనే రాష్ట్రంలో మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. డీఎస్సీలో అక్రమాలపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని చెప్పారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే



**డోన్ టౌన్, జూలై 27,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో ముగ్గురుకి మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జైలు శిక్ష జరిమానా విధించడం జరిగింది. పట్టణంలో సీఐ ఇంతియాజ్ భాష ప్రకటనలో తెలియజేశారు. డోన్ కోర్టులోమెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా విచారణకు వచ్చిన డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో రెస్పాండెన్స్ అయిన ఎం. మదిలేటి (35),ఎస్/ఆఫ్ ఎం. మదిలేటి, కటారు కొండ గ్రామం, క్రిష్ణగిరి మండలం అనునతనికి రెండు రోజులు జైలు శిక్ష . షేక్. క లీల్ (25) ఎస్/ఆఫ్ ఎస్. నజీర్. కర్నూల్ టౌన్ అనునతనికి రెండు రోజులు జైలు శిక్ష. వి. వీరేష్ (33) ఎస్/ఆఫ్ వెంకటేష్ ఎమ్మిగనూరు టౌన్, అనున తనికి అనునతనికి రూ.10000/-జరిమానా విధించారు.మద్యం సేవించి వాహనాలు నడపటం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలకు డ్రైవరు ప్రాణాలతో పాటు అమాయక ప్రజలు ప్రాణాలను కూడా ప్రమాదంలోనికి నేడతాయి. ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై తక్షణ మే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరపరుస్తారు. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవు. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ టౌన్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ఎలాంటి వెనుకడుగు వేయరు. ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం ఇతరుల ప్రాణాల రక్షణ కోసం మద్యం సేవించి వాహనాలు నడపరాదని గట్టిగా హెచ్చరిస్తున్నాము.

## నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నరేష్ రెడ్డి







**డోన్ టౌన్, జూలై 27,(సీమ కిరణం న్యూస్):** డోన్ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా కసిరెడ్డి నరేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ కి రివర్షణ్ రావడంతో రిలీవ్ కావడం జరిగింది. రాజకీయ పార్టీలకు అతీతంగా తారతమ్యం లేకుండా తన బాధ్యతలను నిర్వహిస్తానని ప్రజలు మున్సిపాలిటీ పరంగా ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్న తన దృష్టికి తీసుకురావచ్చని వాటిని వీలైనంత త్వరగా తీర్చే దిశగా చర్యలు చేపడతానన్నారు.

## నంద్యాల అదనపు ఎస్పీ ఖాదర్ బాషాను కలిసిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే నజీర్

### నంద్యాల అదనపు ఎస్పీ ఖాదర్ బాషాతో సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే నజీర్, నౌషాద్ మర్యాదపూర్వక భేటీ



**నంద్యాల క్రైమ్, జూలై 27, (సీమకిరణం న్యూస్) ;** నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషా ను సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే నజీర్ మరియు ఆయన మిత్రుడు నౌషాద్ భాషా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా రంగం, శాంతి భద్రతలు, ప్రజలకు ఖచ్చితమైన సమాచారాన్ని చేరవేయడం లో మీడియా పాత్ర వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించ డంలో పోలీసు శాఖ, మీడియా పరస్పర సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తమ య్యాయి. నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషకు సినియర్ జర్నలిస్ట్ ఎస్కే నజీర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఐ నాగరాజు కేసులో మలుపు.. కస్టడీపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సీఐ నాగరాజు కస్టడీపై సుప్రీంకోర్టు తీర్పు

నిందితుడిని జైలు బయట విచారించేందుకు దర్యాప్తు సంస్థకు అనుమతి

రాజమండ్రి జైలులోనే విచారించాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కనపెట్టిన ధర్మాసనం

విచారణ మొత్తం వీడియో రికార్డ్ చేయాలని, హింసించవద్దని స్పష్టమైన ఆదేశాలు

కృష్ణలంక యువకుడు గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో నిందితుడిగా ఉన్న సీఐ నాగరాజు కస్టడీ విచారణపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పును వెలువరించింది. నిందితుడిని రాజమండ్రి జైలులోనే విచారించాలంటూ గతంలో ట్రయల్ కోర్టు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానం పక్కన పెట్టింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, దర్యాప్తునకు అనుకూలంగా ఈ ఆదేశాలు జారీ చేసింది.విచారణ కోసం సీఐ నాగరాజును విజయవాడలోని దర్యాప్తు కేంద్రానికి గానీ, ఇతర సురక్షిత ప్రాంతాలకు గానీ తీసుకెళ్లి ప్రశ్నించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ కేసు దర్యాప్తు అధికారులకు విచారణ ప్రక్రియలో కీలక వెసులుబాటు లభించినట్లయింది.అయితే, కస్టడీ విచారణ సమయంలో నిందితుడిపై ఎలాంటి భౌతిక దాడి లేదా హింసకు పాల్పడరాదని సుప్రీంకోర్టు షరతు విధించింది. అంతేకాకుండా, విచారణ ప్రక్రియ మొత్తాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో సీఐ నాగరాజు కస్టడీ విచారణపై కొనసాగుతున్న న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.

## ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా పని చేస్తాము ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, జూలై 27,(సీమ కిరణం న్యూస్):** మాది ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు దేయంగా పని చేస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసుధ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన సంక్షేమ అభివృద్ధి ప్రతి ఇంటికి ప్రభుత్వ పలాలు అందెంతవరకు నిరంతర కృషి చేస్తామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి -- ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమానికి హాజరై మొదటిరోజు పట్టణంలో 1వ వార్డులో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు . గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ విజయాలను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోట్ల, కేఈ కుటుంబం ఇంటిలోకి వెళ్లి కేయి. జయన్నతో పలకరించి వచ్చారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు కోట్రి క పనిరాజ్, ప్రజాప్రతినిధులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, కార్యకర్తలు, నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కర్నూలు రైల్వే స్టేషన్‌లో ‘స్టే హౌస్’ ప్రారంభం







### ప్రయాణికులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వసతి : నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషా

### కర్నూలు రైల్వే స్టేషన్‌లో రైల్వే స్టే హౌస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాష

**కర్నూలు క్రైమ్, జూలై 27, (సీమకిరణం న్యూస్):** కర్నూలు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ‘రైల్వే స్టే హౌస్’ (రూమ్స్ డార్మిటరీ) ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషా రిబ్బన్ కట్ చేసి ఈ స్టే హౌస్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఆయన గదులు, డార్మిటరీ విభాగాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషా మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు తక్కువ ధరల్లో పరిశుభ్రమైన, నాణ్యమైన వసతి సౌకర్యాలను కల్పించడం అభినందనీయమని కొనియాడారు. కర్నూలుకు వచ్చే ప్రయాణికులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టే హౌస్ నిర్వాహకులు నౌషాద్ మాట్లాడుతూ ప్రయాణికుల రక్షణ, సౌకర్యార్థం 24 గంటల సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇందులో ఏసీ సింగిల్ మరియు డబుల్ రూములు అత్యాధునిక డార్మిటరీ బెడ్లు 24 గంటల భద్రత, పరిశుభ్రమైన వాతావరణం అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు, జీఆర్పీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు స్టే హౌస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి రాజీనామా



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేయడం దేశ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. ‘ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, వైద్యు ల సలహా మేరకు’ వైదొలుగుతున్నట్టు ఆయ న తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అయితే, ఈ వాదనను ఎవరూ విశ్వసించడం లేదు. ఇందుకు అనేక కారణాలు కనిపిస్తున్నా యి. ‘దేవుడు మరోలా తలిస్తే తప్ప 2027 ఆగస్టు వరకు పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తా’నని ఆయనే స్వయంగా 12 రోజుల క్రితమే చెప్పడం అందులో ప్రధానమైంది. ఆయనకు గుండె సంబంధిత సమస్యలకు చికిత్స జరిగిన మాట వాస్తవమే. కానీ, అది జరిగి చాలా రోజులైంది. దీంతో రాజీనామాకు గల కారణాలపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రధానిగా నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇలాంటి పెద్ద కుదుపు ఏదీ రాకపోవడం, ధన్‌ఖడ్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఎవరికి తోచినట్టుగా వారు పరిపరి విధాలా తమ ఊహాశక్తికి పని చెప్తున్నారు. ఇటు రాజకీయ విశ్లేషకులూ విభిన్నమైన వాదనలు వినిపిస్తున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన మరుసటి రోజే రాజీనామా చేయడం సాధారణ పరిస్థితుల్లో జరిగింది ఎంతమాత్రం కాదనేది అత్యధికుల నిర్ధారణ. రాజస్థాన్‌కు చెందిన ధన్‌ఖడ్.. బెంగాల్ గవర్నర్‌గా అక్కడి దీదీ ప్రభుత్వంతో అనుసరించిన ఘర్షణ వైఖరి కారణంగా వార్తలకెక్కారు. తర్వాత ఎం.వెంకయ్యనాయుడు స్థానంలో ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టా రు. అయితే, భారతదేశ చరిత్రలో విపక్షాలు అవిశ్వాస తీర్మానం సమర్పించిన మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ చరిత్ర సృష్టించారు. ఆ తీర్మానం వీగిపోయిందనేది వేరే విషయం. ఇక తన పదవీకాలం ఇంకా (ప్రస్తుత సందర్భంలో రెండేండ్లు) మిగిలి ఉండగానే రాజీనామా చేసిన తొలి ఉపరాష్ట్రపతిగా నూ ధన్‌ఖడ్ ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. గతంలోనూ ఉపరాష్ట్రపతులు వీవీ గి రి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కేఆర్ నారాయణన్, బి.షెకావత్ రాజీనామాలు చేసినప్పటికీ వారు రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకో లేక రాష్ట్రపతిగా ఎన్నికైన కారణంగానో వైదొలిగారు. కానీ, ధన్‌ఖడ్ విషయంలో అలాంటిదేమీ జరగలేదు. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రధాని మోదీ స్పందన విస్మయం కలిగిస్తున్నది. ఇదొక సామాన్యమైన విషయం అన్నట్టుగా ‘మీకు ఆయురారోగ్యాలు కలగాల’ని ఆకాంక్షించ డం ఒకెత్తయితే, ‘ఉపరాష్ట్రపతి సహా అనేక పదవులు దేశం ఆయనకు ఇచ్చింద’ని పేర్కొనడం మరొకెత్తు. కాగా, రాజ్యసభ చైర్మన్ హోదాలో ధన్‌ఖడ్ నిర్వహించిన సభావ్యవహారాల సలహా సంఘం సమావేశానికి సభా నాయకుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు గైర్హాజరు కావడం అనుమానాలకు దారితీసింది. దీనిపై కినుక వహించి ధన్‌ఖడ్ తప్పుకొని ఉండవచ్చంటున్నారు. ప్రభుత్వ అభీష్టానికి విరుద్ధంగా జస్టి స్ వర్మ అభిశంసన తీర్మానాన్ని, అదీ విపక్షా ల చొరవతో చేపట్టడం కేంద్రాన్ని ఇరకాటం లో పడేసిన మాట వాస్తవం. ఇటీవల ఆయన అనేక విషయాల్లో ప్రభుత్వ ఆలోచనలతో ప్రమేయం లేకుండా స్వతంత్రించి వ్యవహరిస్తున్నారనడానికి ఇదొక సూచన మాత్రమే. పైగా పలు సందర్భాల్లో ప్రభుత్వ తీరు గురించి ఆయన నేరుగా మాట్లాడిన దాఖలాలున్నాయి. రైతుల ఆందోళన విషయమై ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోవడాన్ని ఆయన ఎత్తిచూపారు. న్యాయవ్యవస్థపై ధన్‌ఖడ్ చేసిన విమర్శలూ ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేశాయి. ‘ఆరెస్సెస్ న్యాయవాది’గా పేరుపొందిన ధన్‌ఖ డ్ ఆ సంస్థ మూల సిద్ధాంతాల పట్ల అంకితభావం ఉన్న వ్యక్తి కాకపోవడం, ప్రభుత్వం తో అంతకంతకూ ఘర్షణాత్మక వైఖరి అవలంబించడం కారణంగా బీజేపీ ఆయనను వదిలించుకోవడం వైపే మొగ్గు చూపిందని చెప్పవచ్చు. ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలుగుతున్న వ్యక్తిని తగిన గౌరవంతో వీడ్కో లు సభను పెట్టడం, సన్మానించడం వంటివేవీ లేకుండానే సాగనంపడం ధన్‌ఖడ్‌కు మోదీ బృందానికి మధ్య ఏర్పడిన అగాధానికి అద్దం పడుతున్నది.


## హిందీ భాషా వివాదం!




హిందీని జాతీయ భాషగా చేస్తే దేశంలో సమైక్యత ఏర్పడుతుందని ఆ భాష సమర్థకులు అంటుంటారు. కానీ, ఇప్పుడు దేశంలో అనైక్యతకు హిందీ కారణమవుతున్నది. భాషపై ఆవేశకావేశాలు రగులుతున్నాయి. మరోసారి దేశంలో హిందీ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇదేదో తమిళు లకు పరిమితమైన సమస్య కాదు. ఇప్పుడిది మహారాష్ట్రలో, పశ్చిమ బెంగాల్‌లో అగ్గి రాజేస్తున్నది. హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని మహారాష్ట్రులు కొంతకాలంగా తిరుగుబాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్ధవిరోధులుగా ఉన్న ఠాక్రే సోదరులు భాషా సమస్యపై ఏకతాటిపైకి వచ్చి చేతులు కలుపడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బీజేపీకి హిందీ పట్ల గల ప్రత్యేక అభిమానం జగమెరిగినదే. దీన్ని భాషా ప్రేమ అనే కన్నా రాజకీయం అనడమే సముచితం. ఒకే దేశం, ఒకే ఎన్నిక తరహాలో ఒకే భాష ఉండాలనేది వారి అభిమతం. ఈ హిందీ భాషాభిమానమే ఆ పార్టీని చాన్నాళ్లు హిందీ ప్రాంతాలకే పరిమితం చేసిందనేది వేరే విషయం. అయితే, ఇటీవలి కాలంలో హిందీని మళ్లీ తెరమీదకు తెచ్చేందుకు బీజేపీ నానా తంటాలు పడుతున్నది. నూతన విద్యా విధానం కింద త్రిభాషా సూత్రం ద్వారా హిందీయేతర ప్రాంతాలపై హిందీని రుద్దేందుకు విద్యానిధుల నిలిపివేతకు సైతం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వెనుకాడటం లేదు. ఈ అంశంపై తమిళనాడు న్యాయపోరాటం సాగిస్తున్నది. మహారాష్ట్ర వివాదం తర్వాత, తాజాగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ హిందీ వ్యతిరేక ఎజెండాతో కేంద్రంపై సమర శంఖం పూరించారు. వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో హిందీపై పోరు రాజకీయ రంగు పులుముకుంది. బెంగాలీ భాషపై జరుగుతున్న దాడికి, హిందీ భాషోన్మాదానికి వ్యతిరేకంగా వంగ భాషా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించడం ద్వారా ఆమె ఒక రకంగా ఎన్నికల ఎజెండాను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ‘భాషా ఉగ్రవాదం’ అనే మాటను దీదీ ఉపయోగించడం గమనార్హం. హిందీ అనేది ఏకైక జాతీయ లేదా అధికార భాషగా ఉండాలా, వద్దా అనే దాని చుట్టూనే భారతదేశంలో భాషా చర్చ తిరుగుతుంది. రాజ్యాంగ సభలోనూ సుదీర్ఘ చర్చ తర్వాత హిందీపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంగ్లిష్‌ను 15 సంవత్సరాల పాటు అనుసంధాన భాషగా కొనసాగించవచ్చనే సర్దుబాటు జరిగింది. ఆ సర్దుబాటునే నిరంతరంగా పొడిగిస్తూ వస్తున్నారు. ఇన్నాళ్లు గడిచిన తర్వాత ఈ కంప్యూటర్-ఇంటర్నెట్ యుగంలో ఇంకా హిందీని పట్టుకుని వేలాడటం అర్థరహితమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. హిందీయేతరులపై హిందీ భాషను రుద్దడం ఆచరణాత్మకం కూడా కాదు. బహు భాషలు, బహుళ సంస్కృతుల దేశంలో ఒకే భాష ఉండాలనడం.. ఒకే రకం వస్త్రధారణ, ఒకే రకం ఆహార నియమాలు ఉండాలనడం లాంటి వెర్రి ఆలోచనే ఇది కూడా! జాతీయ సమైక్యత కోసం హిందీని ఎంతగా రుద్దాలని చూస్తే అంతగా భాషా అనైక్యత ఏర్పడుతుందనేది అసలు నిజం.

### వారందరికీ లేని ఇబ్బంది జగన్‌కు

## ఎందుకు భాజపా అధికార ప్రతినిధి



తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం అత్యంత దురదృష్టకరమైన విషయమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు.''వైకాపా పాలనలో జగన్ ఇతర మతస్థులను తితిదే ఛైర్మన్లుగా నియమించారు. హిందువులు పవిత్రంగా భావించే ప్రసాదంలో కల్తీ చేయటం దారుణం. కల్తీ జరిగిన విషయం ల్యాబ్ రిపోర్టులు తేటతెల్లం చేస్తున్నాయి. జగన్ పాలనలో తిరుమలకు వచ్చే భక్తులను దోపిడీ చేశారు. 18 సార్లు కల్తీ నెయ్యి వెనక్కి పంపామని చెప్పిన జగన్.. ఆ కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు..?కూటమి ప్రభుత్వం ఈ విషయం బయట పెట్టాక.. ధర్మారెడ్డి ఎందుకు బయటకు రాలేదు?అప్పుడు ఈవోగా ఉండి టెండర్లు ఖరారు చేసిన ఆయన ఇప్పుడు వాస్తవాలు ఎందుకు చెప్పటం లేదు? తిరుమల దర్శనానికి డిక్లరేషన్‌పై సంతకం చేయకుండా జగన్ ఎందుకు పారిపోయారు..? మీరు విదేశాలకు వెళ్లాలంటే వీసా అడుగుతారు కదా''''జగన్ తిరుమలకు వెళ్లి మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూశారు. దళితులను రెచ్చగొట్టి గొడవలు పెట్టాలని కుట్ర పన్నారు. గతంలో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, సోనియా గాంధీ కూడా డిక్లరేషన్ ఇచ్చారు. పఠాన్ సినిమా విజయం సాధించిన తర్వాత షారూఖ్ ఖాన్ కూడా డిక్లరేషన్ ఇచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. వారందరికీ లేని ఇబ్బంది జగన్‌కు ఎందుకు..?" అని ప్రశ్నించారు.దళిత సమస్యగా చూపడం సబబు కాదు: డొక్కా మాణిక్య వరప్రసాద్ గుంటూరు: కలియుగ దైవం తిరుమలలో నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తితిదే ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందని ఆరోపణల నేపథ్యంలో వివాదం తలెత్తిందని.. దేశవాళీ ఆవు నెయ్యి వాడాలని డిమాండ్ చేశారు. జగన్ వ్యక్తిగత సమస్యను దళిత సమస్యగా చూపడం సబబు కాదని మండిపడ్డారు. ''సమాజానికి దళితులను దూరం చేసిన వ్యక్తి జగన్. అధికారం కోల్పోవడంతో ఇప్పుడు దళితులు మీకు గుర్తొచ్చారా..? వాళ్లు స్వేచ్ఛగా దేవాలయాల్లో దర్శనం చేసుకుంటున్నారు" అని డొక్కా అన్నారు.

## వేగంగా పెరుగుతున్న వైద్య ఖర్చులు ఆసక్తికర నివేదిక



దేశంలో వైద్య ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా వీటి వ్యయం వార్షికంగా 14శాతం మేర పెరుగుతోంది.ఇది కుటుంబాలపై ఆర్థిక భారం కానుంది. ఈవిషయాన్ని %ూజఖూ% ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ ఇండెక్స్ 2024 నివేదికలో వెల్లడించింది. దీంతోపాటు పలు ఆసక్తికర విషయాలను ఈ నివేదిక విడుదల చేసింది.విడుదల చేసిన నివేదిక ప్రకారం.. చాలామంది ఆసుపత్రి ఖర్చుల్లో 23శాతం మొత్తాన్ని రుణాల ద్వారా తీరుస్తున్నారట. దీంతో ఈ కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల్లో 62 శాతాన్ని జేబుల నుంచి స్వయంగా వెచ్చిస్తున్నారని తెలుస్తోంది. అనుకోకుండా వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయపడేందుకు మెరుగైన ఆరోగ్య కవరేజీ ముఖ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది.

### బ్లాక్ టికెట్ల వ్యవహారం.. బుక్ మై షో సీఈవోకు సమన్లు

దిల్లీ ఎన్‌సీఆర్‌లోనే కిడ్నీకి సంబంధించి ఎక్కువగా క్లెయిమ్‌లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ఆ తర్వాత కొచ్చి, సికింద్రాబాద్, బెంగళూరు, జైపుర్.. నగరాల్లో కిడ్నీ సంబంధిత క్లెయిమ్‌ల సంఖ్య సగటు కంటే అధికంగా ఉందని వెల్లడించింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్నవారి సగటు వయసు 47 కాగా.. ఈ సమస్య కారణంగా అందించిన చికిత్సతో నమోదైన బిల్లు మొత్తం ఒక్కరికి గరిష్ఠంగా రూ.24,73,894గా ఉందని తెలిపింది.కలకత్తా, ముంబయి నగరాల్లో మరీ ముఖ్యంగా 31-35 మధ్య వయసున్నవారు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. క్యాన్సర్ రేటు రానున్న ఏళ్లలో పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. 2020 నుంచి 2025 నాటికి క్యాన్సర్ కేసులు 13శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ఇదిలాఉండగా.. తాజాగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 70ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కింద బీమా కవరేజ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్థికస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందొచ్చు.

## బీరుట్‌ను విడిచి వెళ్లిపోండి హెచ్చరించిన ఇజ్రాయెల్



హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ దాడి కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతో పాటు పొరుగుప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలి పెట్టి వెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరికలు జారీ చేసింది.ఈమేరకు ఎక్స్ (ట్విట్టర్)లో ఓ వీడియోని పోస్ట్ చేసింది. 'మా యుద్ధం హెజ్‌బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు.. ఇజ్రాయెల్ పౌరులే లక్ష్యంగా హెజ్‌బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లను లెబనాన్‌లో దాచింది.. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ఏరియాల్లో ఉంచింది.. కాబట్టి తాము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. కావునా, ప్రజలు వెంటనే ఆ ప్రాంతాలను వదిలివెళ్లండి అని ఐడీఎఫ్ వెల్లడించింది.అస్సాంలో బంగ్లాదేశీయులపై చర్యలు.. బహిష్కరించిన వారి లెక్కలు చెప్పిన సీఎం కాగా, ఉత్తర ఇజ్రాయెల్‌లోని పౌరులను హెజ్‌బొల్లా టార్గెట్ గా చేసుకున్నట్లు ఐడీఎఫ్ అధికారి తెలిపారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ఏరియా మొత్తం దెబ్బతిన్నట్లు పేర్కొన్నాడు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్‌బొల్లా నుంచి తమ దేశ ప్రజలను రక్షించుకుంటామన్నారు. ఇదిలాఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ దాడిలో 300 మంది మరణించినట్లు అక్కడి మీడియా ఓ కథనం ప్రసారం చేసింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా కూడా చనిపోయినట్లు సమాచారం. అయితే, ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ఇప్పటి వరకు ధ్రువీకరించలేదు.

## తెలంగాణకు జేపీ నడ్డా రాక అధ్యక్షుడిపై క్లారిటీ రానుందా



బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇవాళ తెలంగాణకు రానున్నారు. సాయంత్రం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు వెళ్లి కాసేపు విశ్రాంతి తీసుకోనున్నారు.అనంతరం సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్కడి నుండి హరిత ప్లాజాకు వెళ్తారు. అక్కడ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాష్ట్ర పదాధికారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నారు. ఖైరతాబాద్‌లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌లో పలువురికి స్వయంగా సభ్యత్వాన్ని ఇవ్వనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అనంతరం రాత్రికి ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

# టీటీడీ ఛైర్మన్ గా ఆయనే సూటబుల్ అంటూ



ఒక వైపు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం మీద వివాదం కొనసాగుతోంది. అది రాజకీయ మలుపు తీసుకుని మంట పెడుతోంది. అదే సమయంలో టీటీడీ వంటి పవిత్రమిన ప్రపంచంలోనే అతి పెద్ద హిందూ టెంపుల్ కి ఛైర్మన్ గా ఎవరు ఉండాలి అన్న దాని మీద చర్చ సాగుతోంది.టీటీడీని రాజకీయ పెత్తనం నుంచి వేరు చేయాలని కూడా హిందూ ధార్మిక సంస్థలు ఒక వైపు డిమాండ్ చేస్తున్నాయి.అయితే అలా జరిగేందుకు ప్రస్తుతానికి ఏ రకమైన అవకాశాలు లేవు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం టీటీడీకి కొత్త బోర్డుని ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే ఇరవై దాకా నామినేటెడ్ పోస్టులను ప్రకటించిన టీడీపీ కూటమి లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో టీడీపీ బోర్డు ఛైర్మన్ పదవిని మాత్రం అలా పెండింగులో పెట్టింది. దాంతో పాటు పాలకవర్గం విషయంలోనూ ఆలోచన చేస్తోంది.వైసీపీ హయాంలో జెంబోజెట్ పాలక వర్గం ఉంది. అది కాస్తా అర్ధ సెంచరీని మించి పోయింది అని అంటున్నారు. దానిని సైజ్ తగ్గించడమే కాకుండా అందరి అభిప్రాయాలను తీసుకుని ఇతర రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు అలాగే కేంద్ర పెద్దల నుంచి కూడా వచ్చే సిఫార్సుల ను పరిగణనలోకి తీసుకుని పాలక మండలిని నియమించడానికి టీడీపీ కూటమి చూస్తోంది అని అంటున్నారు.ఇపుడున్న పరిస్థితులలో కొంత ఆగినా పెద్దగా ఆలస్యం చేయకుండానే టీటీడీ పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చూస్తోంది అని అంటున్నారు. ఎందుకంటే అధికారుల వ్యవస్థతో పాటు సరైన పాలక వర్గం ఉంటే మరింత సమర్ధంగా టీటీడీ పాలన సాగడానికి వీలు ఉంటుందని అంటున్నారు.దీంతో అనేక పేర్లు తెర మీదకు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాతో పాటు కొన్ని మీడియా వర్గాలలో కూడా ఒక పేరు చక్కర్లు కొడుతోంది. ఇది పుకార్లుగానే ప్రచారంలో ఉంది. టీటీడీ కొత్త ఛైర్మన్ గా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ఈ కీలకమైన ప్రతిష్టాత్మకమైన పదవిలోకి తెస్తే ఎలా ఉంటుంది అన్న చర్చ సాగుతోంది.జస్టిస్ ఎన్వీ రమణ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పరమ భక్తుడు. అంతే కాదు ఆయన దేశంలోనే అత్యున్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయ మూర్తిగా విశేష సేవలు అందించారు. అందువల్ల ఆయనకు ఆ కీలకమైన పదవిని అప్పగిస్తే అందరి సర్వామోదం ఉంటుందని కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు.చీఫ్ జస్టిస్ గా ఉన్నపుడు అనేకసార్లు ఎన్వీ రమణ శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆయన వంటి వారు ఉంటే తిరుమల తిరుపతి పాలన మరో మెట్టు పైన ఉంటుందని కూడా అంటున్నారు. మరి ఇది సోషల్ మీడియా ద్వారా సూచనల మేరకు వచ్చిందా లేక కూటమి ప్రభుత్వం ఆ విధంగా ఆలోచిస్తోందా అన్నది అయితే తెలియడం లేదు.అయితే తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవిని మాత్రం రాజకీయ ప్రమేయం లేని వారికి సమాజంలో ఉన్నత స్థాయి గౌరవాలు కలిగిన వారికే ఇస్తారు అన్నది ప్రచారంగా ఉంది. ఇక చూస్తే ఇప్పటిదాకా అనేక మంది పేర్లు టీటీడీ ఛైర్మన్ పదవికి వినిపించాయి. అందులో రాజకీయ నేతల పేర్లతో పాటు ఒక మీడియా అధిపతి పేరు కూడా ప్రచారం లోకి వచ్చింది.ఒక దశలో సదరు మీడియా అధిపతికి టీటీడీ ఛైర్మన్ పోస్టు ఖరారు అయింది అని కూడా చెప్పుకున్నారు. ఇక ప్రకటన వెలువడడమే ఖాయమని అంతా అనుకున్నారు. కానీ ఇంతలోనే చాలా పరిణామాలు జరిగిపోయాయి. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం మాత్రం టీటీడీ కి పాలక వర్గాన్ని నియమించి ఆ బాధ్యతలు అన్నీ వారికి వదిలేసి తమ దైనందిన పాలనలో నిమగ్నం కావాలని చూస్తోంది అని అంటున్నారు. ఈ పరిణామాలతో జస్టిస్ ఎన్వీ రమణ పేరుని ఖరారు చేస్తారా అన్నది అయితే అంతటా ఉత్కంఠను రేపుతోంది.

# ఫ్రీ జోన్ తీర్పు.. 'జైల్ భరో'కు పిలుపు




1. 14 (ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు

2. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?14(ఎఫ్)ను రద్దు చేయాలని ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేయడంతో నాటి ముఖ్యమంత్రి రోశయ్య 2009, అక్టోబర్ 19న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

14(ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు.

ఉద్యమ తీవ్రతను గ్రహించిన రోశయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ 14(ఎఫ్)తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది.

దీని తర్వాత కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది.

1. హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు

2. ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేసీఆర్ హాజరయ్యారు. తర్వాత కేసీఆర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు

39. కింది వాక్యాలను పరిశీలించండి.

1. 1997, జనవరి 19న హైదరాబాద్‌లోని వివేకవర్ధిని కాలేజీ దగ్గర ఉన్న అశోక్ టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సదస్సు జరిగింది

2. ఈ సదస్సులో గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా %-% ఆకలి కేకల గానమా' గీతాన్ని పాడాడు

3. 1999, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది

సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

వివరణ : 1997, జనవరి 19న హైదరాబాద్ పుత్లీబౌలిలోని వివేకవర్ధిని కాలేజీ వద్ద ఉన్న అశోక టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సభ జరిగింది. ఈ సభ నిర్వాహకుడు %-% పాశం యాదగిరి.పోలీసులు హత్య చేసిన గులాం రసూల్ స్మారకార్థం ప్రతి సంవత్సరం సభ నిర్వహించాలనే ఉద్దేశంతో ఇక్కడ తెలంగాణ జర్నలిస్టులు ఫోరం ఫర్ ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సు కరపత్రం మొదటి వాక్యమే 'సొంత గడ్డపై పరాయి బిడ్డలుగా బతుకుతున్న సోదరుల ఆత్మగౌరవ ఉద్యమం' అని పేర్కొన్నారు.ఈ సదస్సులోనే గాదె ఇన్నయ్య 'దగాపడ్డ తెలంగాణ' పుస్తక తొలి సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ సదస్సులోనే గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల గానమా' గీతాన్ని ఆలపించారు. 1997, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు.

40. నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ అనే పాటను ఎవరు పాడారు? ఈ సభలో గద్దర్ మొదటిసారి నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ పాటను పాడారు

41. నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల్ల %-% నా తెలంగాణ నా తెలంగాణ పాటను ఏ సభలో పాడారు?

ఎ) సిద్దిపేట బి) సంగారెడ్డి

సి) కామారెడ్డి డి) భువనగిరి

వివరణ : 1997 ఆగస్టులో రచయితలు, ఉద్యోగులు కలిసి తెలంగాణపై సిద్దిపేట పట్టణంలో సదస్సు నిర్వహించారు.

ఈ సభ సమావేశంలోనే నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల్ల.. నా తెలంగాణ నా తెలంగాణ పాట పాడారు.

42. సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటిదాకా ప్రభుత్వం తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి

3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలి

4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములపై వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి

సి) 3 సరైనది డి) 1, 3, 4 సరైనవి

వివరణ : సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాలు

1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి

3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి. తెలంగాణ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సాగుకు ఉద్దేశించిన అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు తక్షణం నిధులు కేటాయించాలి

4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములకు వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్స్‌ను అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలను గిరిజన స్వయం ప్రాంతాలుగా ప్రకటిస్తూ చట్టం చేయాలి. 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపి గిరిజనేతరుల స్వాధీనంలోని గిరిజన భూములన్నీ వెంటనే గిరిజనులకు ఇప్పించాలి

5. తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను, రాజ్యహింసను తక్షణమే నిలిపివేయాలి. అన్ని రకాల పోలీసు బలగాలను తెలంగాణ గ్రామాల నుంచి తక్షణం వెనక్కి పంపించాలి.

6. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలపై నక్సలైట్లు అనే నెపంతో అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

7. ప్రభుత్వ రంగంలోని మూసివేయాలనుకున్న పరిశ్రమలకు, నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలకు అదనపు నిధులు కేటాయించి కార్మికులకు యాజమాన్యంలో, నిర్వహణలో భాగస్వామ్యం కల్పించాలి.

8. తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించాలి.

9. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును తెలంగాణ ప్రజల అవసరాలకే వినియోగించాలి

10. తెలంగాణలోని అన్ని రకాల పరిశ్రమల్లో, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల్లో స్థానికులనే నియమించాలి

11. తెలంగాణలో స్వయం ఉపాధి అవకాశాలను చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటు కోసం తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాలకు దామాషా పద్ధతిపై లైసెన్స్, రుణాలను ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి నేరుగా మంజూరు చేయాలి

12. మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భాషా, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

13. భాషాభివృద్ధిలో భాగంగా తెలంగాణలోని విద్యాసంస్థల్లో అధికార యంత్రాంగం పరిపాలనా రంగంలో, న్యాయవ్యవస్థలో, మీడియాలో తెలంగాణ ప్రజల భాషను ప్రవేశపెట్టాలి. తెలంగాణ ప్రాంతంవారే సభ్యులుగా ఉండే తెలంగాణ భాషాభివృద్ధి బోర్డును నెలకొల్పాలి.

14. తెలంగాణ ప్రాంతంలోని గిరిజన భాషలను క్రమపద్ధతిలో అభివృద్ధి చేయడానికి, లిపి లేని భాషలకు ప్రత్యేకమైన లిపిని తయారు

చేయడానికి గిరిజన కళలను, సంస్కృతిని చరిత్రను ప్రాంతాల వారీగా సమగ్రంగా అధ్యయనం చేసి అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేక బోర్డును నియమించాలి


15. తెలంగాణలోని విద్యాసంస్థల్లో బోధిస్తున్న పాఠ్యాంశాల్లో వివిధ సామాజిక వృత్తులకు సంబంధించి నైపుణ్యం, శ్రమపై గౌరవభావం కలిగించే అంశాలను సాంఘికంగా అణిచివేయబడుతున్న పీడిత కులాల చారిత్రక నేపథ్యం, సంస్కృతి, జీవన విధానాన్ని శాస్త్రీయ దృష్టితో, ప్రజాస్వామిక దృక్పథంతో వివరించే అంశాలను చేర్చాలి.

16. తెలంగాణ ప్రాంత ప్రజల సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపి అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి చేసే విధంగా సామాజిక న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆర్థిక

విధానాన్ని రూపొందించి అమలు చేయాలి.

# ఒక పేగు మరో పేగులోకి చొరబడితే..

మా అబ్బాయి వయసు తొమ్మిది నెలలు. అప్పుడప్పుడు.. ఒక్కసారిగా ఏడ్వడం మొదలుపెడతాడు. అప్పుడు బాగా ఇబ్బందిపడతాడు. ఓసారి హాస్పిటల్‌కి తీసుకుపోయాం. గ్యాస్ట్రిక్ సమస్య ఉందేమోనని మందులు ఇచ్చారు. కొంత ఉపశమనం ఉంది. కానీ, మళ్లీ మళ్లీ అలానే అవుతున్నది. కొన్నాళ్ల తర్వాత మలంలో రక్తం పడటం గమనించాం. కంగారుపడి హాస్పిటల్‌కి వెళ్లాం. స్కాన్ చేసి పేగులు మడతపడ్డాయని చెప్పారు. మా అబ్బాయికి ఇన్‌టు సస్సెప్షన్ సమస్య ఉందని చెప్పారు. వెంటనే ఆపరేషన్ థియేటర్‌కి తీసుకుపోయారు. కొంత ప్రొసీజర్ చేసి తగ్గించారు. ఇలా ఎందుకు జరిగింది. మళ్లీ ఈ సమస్య రావచ్చా?ఆరు నెలల నుంచి ఏడాదిలోపు పిల్లల్లో పేగు ఒక భాగం ఇంకొక భాగంలోకి వెళ్తుంది. దానిని ఇన్‌టు సస్సెప్షన్ అంటారు. ఒక పేగు మరో పేగులోకి పోతే ఆ చొచ్చుకుపోయిన భాగంలో రక్త సరఫరా నిలిచిపోతుంది. అందుకే రక్తం కలిసిన మలం పడుతున్నది. ఇలా పడటాన్ని వైద్య పరిభాషలో రెడ్ కరెంట్ జెల్లీ స్టూల్ అంటారు. కొన్నిసార్లు ఈ సమస్య దానంతట అదే తగ్గిపోవచ్చు. అలా తగ్గకపోతే ఆపరేషన్ థియేటర్‌లో హైడ్రోస్టాటిక్ ప్రెజర్ చేస్తారు. ఈ పద్ధతిలో పేగుల్లోకి ద్రవాలను పంపి, పీడనం పెంచడం ద్వారా చొచ్చుకుపోయిన పేగులను సరిచేస్తారు. ఇలాచేసిన తర్వాత ఆ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం తక్కువ. కానీ, అసలే రాదని చెప్పలేం.చిన్న పేగులు అన్నీ కూడా ట్యూబుల్లా ఉంటాయి. ఒక భాగం ఇంకో భాగంలోకి పోయినప్పుడు పేగులు టెలిస్కోప్‌లోని పైపుల్లా ఉంటాయి. ఇలా అయినప్పుడు పేగుల్లో పైనుంచి కిందికి పోవాల్సిన ఆహార పదార్థాలు చలనం లేకుండా నిలిచిపోతాయి. ఆ సందర్భంలో వాంతి అవుతుంది. టెలిస్కోపింగ్ వల్ల రక్త సరఫరా తగ్గిపోతుంది. దీనివల్ల ఇన్‌టు సస్సెప్షన్ జరుగుతుంది. ఇలా ఎందుకు జరుగుతుందో కొన్నిసార్లు కారణం తెలియదు. కానీ కొన్నిసార్లు లక్షణాల ఆధారంగా సమస్యను ముందే తెలుసుకోవచ్చు. కడుపు ఉబ్బరం, మళ్లీ మళ్లీ ఏడ్వడం, వాంతులు, మలంలో రక్తం, నీరసం%ౌ% ఈ లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. కొందరు వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల ఈ సమస్య బారినపడతారు. ఇలాంటప్పుడు పేగుల్లో ఉండే గ్రంథుల్లో వాపు సంభవిస్తుంది. దీనివల్ల ఒక పేగులోకి మరో పేగు చొచ్చుకుపోయే ప్రమాదం ఉంది.




Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com